

RNI : TGTEL/25/A0554

# మనం ప్రజలు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ & చైర్మన్ - దూపటి సుమన్



రిపోర్టర్లు కావలెను

మనం ప్రజలు దిన పత్రికలో తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారిగా విలేకర్లు కావలెను. స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గాల వారిగా ఆర్సీ ఇంచార్జిలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.

కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన తెలుగు భాషపై ప్రావీణ్యం, అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. కొత్తవారికి అవకాశం కలదు.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

9704547484



సంపుటి : 02 సంచిక : 98 ఎడిటర్ ఛైర్మన్ దూపటి సుమన్, శనివారం 24-10-2026 పేజీలు : 8 వెల. 2 /-


## భారత్‌కు ముప్పు ఉంది



**అక్టోబర్ 23 మనం ప్రజలు:**ఏఐ ఆధారిత సైబర్ దాడులతో భారత్‌కు ముప్పు పొంచి ఉందనేది వాస్తవమని మైక్రోసాఫ్ట్ ఏఐ, సైబర్‌సెక్యూరిటీ పాలసీ డైరెక్టర్ నికొలస్ బట్స్ చెప్పారు. సైబర్ దాడులకు ప్రధాన టార్గెట్‌గా మారిన దేశాల్లో భారత్ ఏడో స్థానంలో ఉందని అన్నారు. ఆసియా దేశాల్లో మూడో స్థానంలో ఉందని చెప్పారు. ఏఐ ఆధారిత సైబర్ ముప్పు వాస్తవ రూపం దాల్చిందని కూడా ఆయన చెప్పారు.ప్రపంచంలో సైబర్ ముప్పు ఏ స్థాయిలో ఉందో తెలుసుకునే అరుదైన అవకాశం తమకు ఉందని చెప్పారు. ప్రతి రోజూ తాము 165 ట్రిలియన్ల సెక్యూరిటీ సంబంధిత టెలీమెట్రీ సిగ్నల్స్‌ను పరిశీలిస్తామని చెప్పారు. సైబర్ ముప్పు తప్పించేందుకు రోజూ 5 బిలియన్ ఈమెయిల్స్‌ను చెక్ చేస్తామని తెలిపారు.

# యువ శక్తితోనే బలమైన భారత్



**అక్టోబర్ 23 మనం ప్రజలు:** యువశక్తిని సద్వినియోగం చేసుకోవడం ద్వారానే బలమైన భారత్‌ను నిర్మించవచ్చని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. శుక్రవారం ఢిల్లీలోని భారత్ మండపంలో 'చిన్మయ అమృత మహోత్సవ గ్లోబల్ సమ్మేళన్'ను ప్రధాని మోదీ ప్రారంభించారు. చిన్మయ మిషన్ 75 ఏళ్ల ఉత్సవాల ముగింపు కార్యక్రమం నేటి నుంచి అక్టోబర్ 25 వరకు జరగనుంది. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ... 1993లో ఆధ్యాత్మిక గురువు స్వామి చిన్మయానందతో జరిగిన తన చివరి సమావేశాన్ని గుర్తు చేసుకున్నారు. ఆ భేటీలో దేశాభివృద్ధిలో యువత పాత్ర, యువశక్తిని పెంపొందించడంపైనే ప్రధానంగా చర్చ జరిగినట్లు మోదీ వెల్లడించారు. స్వామిజీతో సమావేశం జరిగిన కొన్నేళ్లకే ప్రజలు తనకు గుజరాత్ ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం కల్పించారని, అప్పటి నుంచి తన విధానాలన్నింటిలోనూ యువతే కేంద్ర బిందువుగా నిలుస్తోందని మోదీ పేర్కొన్నారు. అలాగే, చికాగోలో జరిగిన 'పార్లమెంట్ ఆఫ్ ది వరల్డ్ రిలీజియన్స్' శతాబ్ది ఉత్సవాలకు హాజరుకావాలంటూ తాను చేసిన ఆహ్వానాన్ని స్వామి చిన్మయానంద అప్పట్లో అంగీకరించిన విషయాన్ని ప్రధాని గుర్తు చేసుకున్నారు. చిన్మయ మిషన్ కేవలం ఒక సాధారణ సంస్థ కాదని, ఒక సనాతన ఆధ్యాత్మిక తత్వానికి రూపమని మోదీ అభివర్ణించారు. తన నాగరికతా మూలాల నుంచే భారతదేశం గుర్తింపు పొందుతోందని, మన దేశమే మన స్మృతికి జన్మస్థానమని మోదీ స్పష్టం చేశారు. చిన్మయ అమృత మహోత్సవ వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా సుమారు 300 రోజుల్లో 40,000 కిలోమీటర్లు ప్రయాణించి, లక్షలాది మందిని కలుసుకున్న యువతీయువకుల బృందాన్ని ప్రధాని ప్రశంసించారు. వేదాంత, భగవద్గీత జ్ఞానాన్ని అందరికీ అందించే లక్ష్యంతో 1951లో స్వామి చిన్మయానంద ఈ మిషన్‌ను ప్రారంభించారు.

## ఏపీలో భారీ వర్షాలు పడే అవకాశం



**అమరావతి,అక్టోబర్ 23 మనం ప్రజలు:** బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని.. ఈ మేరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.వాతావరణ నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం.. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఈ అల్పపీడనం అక్టోబర్ 24 వరకు తీవ్రరూపం దాల్చి.. వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఇది అక్టోబర్ 25 వరకు మరింత తీవ్రరూపం దాల్చి తుఫానుగా మారుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రభావంతో అక్టోబర్ 26, 27, 28, 29వ తేదీల్లో ఉత్తరాంధ్రతో పాటు దక్షిణ ఒడిశా ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు నిపుణులు వెల్లడించారు. కాగా.. రాబోయే ఈ తుఫానుకు 'అర్నబ్' అనినామకరణంచేసినట్లు వాతావరణనిపుణులు తెలిపా రు.

## ఫేక్ గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ ను అడ్డుకుంటాం..

## తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

**అక్టోబర్ 23 మనం ప్రజలు:**ఫేక్ ఎంవోయూలతో వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని గతంలో జరిగిన ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ లలో ఎన్ని పెట్టుబడులు వచ్చాయో శ్వేతపత్రం విడుదల చేయాలని లేకుంటే డిసెంబర్ లో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్ ను అడ్డుకుంటామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం హైదరాబాదులోని మియాపూర్ లో జరిగిన రణభేరి సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఏదో టైమ్ పాస్ కోసం మనం పార్టీ పెట్టలేదు. ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పంతో పెట్టామని తెలిపారు. రాజకీయాల్లో బీఆర్ఎస్ మేము జంగిల్ కా షేర్ అని అనుకుంటే కాంగ్రెస్ బబ్బర్ షేర్ అనుకుంటుం దని బీజేపీ ఇంకేదో అంటుందని ఎద్దేవా చేశారు. కానీ అడవిలో ఎన్ని పులులు ఉన్న సరే వేటాడే పులి ఒక్కటే ఉంటుంది అది మనమేనని అన్ని పులులను రూమ్ లో పెట్టి బంధించే పరిస్థితి వస్తుందన్నారు. త్వరలోనే జీహెచ్ఎంసీ సహా మూడు కార్పొరేషన్ ల ఎన్నికలు రానున్నాయని అందుకే ఇక్కడి నాయకులతో సమావేశం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో హైదరాబాద్ ను యూనియన్ టెరిటరీ చేస్తామంటే ఒప్పుకోలేదని మన రాజధానికి 4 వందల ఏళ్ల చరిత్ర ఉందని చరిత్ర తెలుసుకుంటేనే భవిష్యత్ ను నిర్మించగలమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో సముద్రం ఉందని అనుకుంటున్నాడని కానీ సముద్రం లేని మన నగరాన్ని అప్పట్లోనే నిజాంలు పెర్ల్ సిటీగా మార్చారని ఒకప్పుడు పెర్ల్ సిటీగా ఉన్న హైదరాబాద్ ఇప్పుడు ఐటీ ఉద్యోగుల కృషితో ఐటీ సిటీగా మారిందన్నారు. ప్రపంచంలో హైదరాబాద్ ను ఐటీ సిటీగా మార్చేందుకు ఐటీ ఉద్యోగులు పడిన కష్టాన్ని అభినందించారు. కానీ ఏఐ కారణంగా వాళ్ల ఉద్యోగాలు పోయే పరిస్థితి నెలకొందని మరి ఐటీ ఉద్యోగుల కోసం ఓ పాలసీ అంటూ ఉండాలి కదాని ప్రశ్నించారు. మన దేశంలోనూ రాష్ట్రంలోనూ వాళ్ల కోసం ఒక పాలసీ అంటూ లేదు ఐటీ ఉద్యోగులకు మేలు చేసేందుకు మా పార్టీ కచ్చితంగా పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ఇన్వెస్టర్స్ సమ్మిట్ అని పెట్టి ఆరున్నర లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెబుతున్నాడు కానీ అవన్నీ ఫేక్ సమ్మిట్లు, ఫేక్ పెట్టుబడులు ఈ డిసెంబర్ లో మళ్లీ ఇన్వెస్టర్ల సమ్మిట్ పెడతామని చెబుతున్నారు ఆ లోగా ఇప్పటి వరకు రాష్ట్రంలోకి వచ్చిన పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఇన్వెస్టర్ల మీటింగ్ ను అడ్డుకుంటామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మీ ఫేక్ పెట్టుబడులు, మీ ఫేక్ కంపెనీలు మాకు వద్దు ఇండస్ట్రీస్ కోసం రైతులు ఇచ్చిన భూములను ముఖ్యమంత్రి తన సోదరులకు ఇస్తున్నాడు విశ్వనగరం అని చెప్పే మన హైదరాబాద్ లో కనీసం తాగటానికి నీళ్లు కూడా లేని పరిస్థితి ఉందని వాపోయారు. జీహెచ్ఎం సీలో 3 వందల సీట్లలో పోటీ చేస్తున్నాం. జీహెచ్ఎంసీ సీటు గెలుస్తున్నామని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరల కారణంగా హైదరాబాద్ లో బతుకు భారంగా మారింద న్నారు. ప్రజల కోసం సేవ చేద్దామని సంకల్పం తీసుకున్నందున ఎంత కష్టమైన వారికోసం సమయం కేటాయించాలన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పొరేటర్ల అవుదామను కునే వాళ్లు నిత్యం ప్రజల్లో ఉండాలని సూచించారు. అందుకే ఇవ్వాల్టి మీటింగ్ లో ఎంతమంది ఉన్న సరే వాళ్లంతా కమిట్ మెంట్ తో కూడిన కార్యకర్తలు ఉండాలని నేను కోరుతునాన్నని తెలిపారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందిస్తామన్నారు. మేము అధికారంలోకి వచ్చాక వారిని వ్యాపారవేత్తలుగా తయారు చేసేందుకు రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు వారికి రుణం ఇస్తామన్నారు.





## బీఆర్ఎస్‌పై రేవంత్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్ అక్టోబర్ 23 మనం ప్రజలు:** బీఆర్ఎస్ నేతలు నిజాలు చెబుతామని అంటూనే అసెంబ్లీకి రావడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. సభకు వచ్చి ఉంటే వారి ఆరోపణలకు ఆధారాలతో సమాధానం చెప్పేవాడినని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం తెలంగాణలోని సహజ వనరులను దోచుకుందని ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ప్రజలు ఉద్యమిస్తే.. ఆ ప్రయోజనాలను ప్రజలకు అందిస్తారని ఆశించామని, కానీ అందుకు భిన్నంగా జరిగిందని వ్యాఖ్యానించారు. యాదాద్రి నిర్మాణం వెనుక లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించిన సీఎం.. బీఆర్ఎస్ నేతల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. హరీశ్ రావు ఏపీ కాలేజీలకు పాలు అమ్ముతున్నారని, సంతోష్ విదేశీ మద్యం విక్రయిస్తున్నారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు చెబుతున్న మాటల్లోని అసత్యాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కరవు పరిస్థితులు ఏర్పడాలని క్షుద్ర పూజలు చేసినవారు కూడా ఇప్పుడు నీతులు చెబుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. సంక్రాంతి తర్వాత నాయకులంతా నాలుగు నెలల పాటు గ్రామాల్లోనే ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పట్టణాలను విడిచిపెట్టి గ్రామాలకు వెళ్లాలని..ఈ నాలుగు నెలల కాలంలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.



## తెలంగాణలో 358 మండలాల్లో కరవు..



**హైదరాబాద్ అక్టోబర్ 23 మనం ప్రజలు:**ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులను ఎదుర్కోవడానికి అన్నీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కరవు పరిస్థితులపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ భేటీలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రాథమికంగా 358 మండలాల్లో కరవు పరిస్థితులను గుర్తించాం. 324 మండలాల్లో ఆందోళనకర స్థాయిలో భూగర్భ జలాలు తగ్గుతున్నాయి. రాష్ట్ర రిజర్వాయ ర్లలో 470 టీఎంసీలకు గాను ప్రస్తుతం 170 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగువద్దు.. ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి. ఈ క్రమంలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించాం. తాగునీ రు, సాగునీటి సంరక్షణకు ప్రత్యేక ప్రణాళి కలను రూపొందిస్తున్నాం. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు రాకుండా చర్యలు చేపడుతున్నాం. ప్రతి వారం కరవు పరిస్థితులపై సమీక్షించా లని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశాం.

# ఎండిన పంటలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు

**ముఖ్యమంత్రితో సహా మంత్రులంతా క్షేత్రస్థాయిలో పర్యటించాలి: సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు**

**చర్లపల్లి లో సిపిఐఎం బృందం కరువు పరిస్థితులను పరిశీలన.**









**నల్లగొండ:** ఎలినోవా ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రితో సహా మంత్రులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కోరారు. గురువారం నల్లగొండ జిల్లా నల్లగొండ మండలం చెర్లపల్లి గ్రామంలో ఎలినోవా ప్రభావంతో ఎండిపోయిన పంట పొలాలను సీపీఐ(ఎం) రాష్ట్ర, జిల్లా నాయకత్వం, రైతు సంఘం నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

అనంతరం బి.వి. రాఘవులు మాట్లాడుతూ.. లిలి"చెర్లపల్లి గ్రామంలో ప్రధానంగా వరి, పత్తి పంటలు సాగు చేశారు. వరి పంట పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కొన్ని చోట్ల పంట పూర్తిగా ఎండిపోయింది. తాలు తప్ప గింజ కనిపించని పరిస్థితి నెలకొంది. మరో తడుపు నీరు అందితే పంట చేతికొచ్చేది. మొత్తం పెట్టుబడి పెట్టి పంట దిగుబడి వస్తుందని ఆశించిన రైతులకు చివరికి ఒక్క పైసా కూడా చేతికి రాని పరిస్థితి ఏర్పడింది. ఇది చాలా దుర్భరమైన పరిస్థితి. చిన్న, సన్నకారు రైతులు పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాకపోతే వారి జీవితాలు ఎంత హృదయవిదారకంగా ఉంటాయో ఇక్కడి రైతుల పరిస్థితిని చూస్తే అర్థమవుతోంది" అని అన్నారు.

పత్తి పంట పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉంది

"పత్తి చేలు పైకి పచ్చగా కనిపిస్తున్నప్పటికీ ఆకులన్నీ వాడిపోయాయి. మరో వారం రోజులు వర్షం లేకపోతే పత్తి పంట కూడా పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే వర్షాభావం వల్ల పంట పెరుగుదల లేదు. కాపు కాసిన కాయలు కూడా ఎండిపోయి రాలిపోతున్నాయి. భవిష్యత్తులో మళ్లీ వర్షాలు పడతాయనే గ్యారెంటీ కూడా లేదు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుందో తక్షణమే ప్రకటించాలి" అని రాఘవులు డిమాండ్ చేశారు.

కేబినెట్‌లో కూర్చుంటే రైతుల కష్టాలు అర్థం కావు

"రాష్ట్రంలో ఎలినోవా ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై చర్చించేందుకు రేపు కేబినెట్ సమావేశం నిర్వహిస్తున్నట్లు పత్రికల్లో వచ్చింది. అయితే కేబినెట్‌లో కూర్చొని చర్చిస్తే రైతుల వాస్తవ పరిస్థితులు పూర్తిగా అర్థం కావు. మంత్రులందరూ జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించాలి. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 315 మండలాలు తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. వాతావరణ శాఖ ఇచ్చే సమాచారం మాత్రమే సరిపోదు. మంత్రులు నేరుగా పొలాల్లోకి వెళ్లి పంటలను పరిశీలిస్తేనే రైతులు ఎదుర్కొంటున్న హృదయవిదారక పరిస్థితులు అర్థమవుతాయి. రైతులను ఎలా ఆదుకోవాలనే దానిపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలి" అని అన్నారు.

తాగునీటి సమస్యతో పాటు రైతుల కష్టాలపైనా దృష్టి పెట్టాలి

"రాబోయే రోజుల్లో తాగునీటి కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలుస్తోంది. తాగునీటి సమస్యపై ప్రభుత్వం ఆలోచించడం అవసరమే. భవిష్యత్తులో నీటి కొరత తీవ్రంగా ఉండే ప్రమాదం ఉంది. అయితే ప్రస్తుతం రైతులు పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాని పరిస్థితి ఏర్పడింది. చివరికి కుటుంబ పోషణకు, తిండికి కూడా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తోంది. కాబట్టి రైతులను తక్షణమే ఆదుకోవడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి" అని రాఘవులు స్పష్టం చేశారు.

కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి

"కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.20 వేల కోట్ల నుంచి రూ.30 వేల కోట్ల వరకు నిధులు కోరినట్లు చెబుతున్నారు. అయితే ఈ మొత్తం ఎంతవరకు సరిపోతుందో కూడా ఆలోచించాలి. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందో లేదో స్పష్టత లేదు. అన్ని రాజకీయ పార్టీలు కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తేనే రాష్ట్రానికి నిధులు సాధించే అవకాశం ఉంటుంది.

అందుకే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు ముఖ్యమంత్రితో సహా మంత్రులందరూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాలి. రేపటి కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి అన్ని పార్టీలను కలుపుకొని అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న వనరుల నుంచి తక్షణ సహాయంగా రైతులకు ఎంత మొత్తాన్ని ఖర్చు చేయబోతున్నారో కూడా ప్రకటించాలి" అని డిమాండ్ చేశారు.

ఇది సాధారణ పరిస్థితి కాదు.. అత్యవసరంగా స్పందించాలి

"ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి సాధారణమైనది కాదు. ఇది అత్యవసర పరిస్థితి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై తీవ్రంగా ఆలోచించి తగిన నిర్ణయాలు తీసుకోవాలి. అఖిలపక్ష సమావేశం నిర్వహించడంతో పాటు రైతు సంఘాలతో కూడా చర్చించాలి. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలి" అని బి.వి. రాఘవులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ పర్యటనలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, తీగల సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య,
జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు
వీరపల్లి వెంకటేశ్వర్లు
పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీం, దండంపెల్లి సత్తయ్య, కొండ అనురాధ, తదితరులు పాల్గొన్నారు...

# పంట నష్టాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు.. ప్రభుత్వాలు ఆదుకోవాలి

**రైతులకు తక్షణ పరిహారం అందించాలి.. ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి**

**డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం.. బీజేపీ విధానాలపై బీవీ రాఘవులు విమర్శలు**




**నల్లగొండ:** పంటలు నష్టపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో వరి, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని, సాగు కోసం పెట్టిన పెట్టుబడులు సైతం తిరిగి రాని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న, సన్నకారు రైతుల దుస్థితిని ప్రభుత్వాలు అర్థం చేసుకుని వారికి తగిన సహాయం అందించాలని కోరారు. నల్లగొండ నగరంలోని సీపీఐ(ఎం) కార్యాలయం దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

వరి, పత్తి రైతులకు తీవ్ర నష్టం

నల్లగొండ మండలంలో వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని బి.వి. రాఘవులు తెలిపారు. రైతులు పంటల సాగు కోసం పెట్టిన ప్రతి పైసా కోల్పోయి, పూర్తిగా సర్వస్వం కోల్పోయే పరిస్థితికి వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంటలో ధాన్యం కంటే గొడ్డు, తాలు మాత్రమే మిగిలిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ధాన్యం ధరలు పెరిగినా రైతులకు మాత్రం ఎలాంటి లాభం కలగడం లేదన్నారు. పంట దిగుబడి లేకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు.

పత్తి పంట కూడా తీవ్రంగా దెబ్బతిన్నదని రాఘవులు పేర్కొన్నారు. ఎండ తీవ్రతకు పత్తి మొక్కల ఆకులు వాడిపోయాయని, వర్షాలు లేకపోవడంతో పంట పూర్తిగా దెబ్బతిన్నదని తెలిపారు. పత్తి పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, వారి పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకుని ఆదుకోవాలని కోరారు. పంట నష్టాలను గుర్తించి రైతులకు తగిన పరిహారం అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సహాయం సరిపోదు పంట నష్టాలతో ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సహాయం సరిపోదని బి.వి. రాఘవులు అన్నారు. రైతుల నష్టాలను పరిగణనలోకి తీసుకుని వారికి తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు, గ్రామీణ ప్రజలు ప్రస్తుత పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వాలు రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని కోరారు.

ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలి

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు అత్యవసరంగా అవసరమని రాఘవులు పేర్కొన్నారు. గతంలో కేంద్రంలో ఉపాధి హామీ పనులు కొనసాగుతున్న సమయంలో గ్రామీణ ప్రజలకు పనులు లభించేవని తెలిపారు. కొత్త చట్టం వచ్చి, బీఆర్పీ వచ్చిన తర్వాత ఆ పనులను కూడా కేంద్ర ప్రభుత్వం పక్కన పెట్టిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన వాటాను సైతం తగ్గించిందని ఆరోపించారు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో పంట నష్టాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి సమస్యలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపాధి హామీ పనులు చేపట్టాలని కోరారు. గ్రామీణ పేదలకు పని కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని పేర్కొన్నారు.

జాతీయ సమైక్యతకు బీజేపీ ప్రభుత్వమే ప్రమాదకరం

విజయదశమి రోజున ప్రధానమంత్రి జాతీయ సమైక్యత గురించి మాట్లాడారని రాఘవులు పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం దేశంలో జాతీయ సమైక్యతకు బీజేపీ ప్రభుత్వమే అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులను సృష్టిస్తోందని విమర్శించారు. ప్రతిపక్షాలను బలహీనపరచాలని, రాజకీయంగా విడగొట్టాలని చూస్తున్న ధోరణి దేశ సమైక్యతను దెబ్బతీస్తుందని అన్నారు.

దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకిక తత్వాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం లౌకిక శక్తులన్నీ ఏకమై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రజాస్వామిక, లౌకిక శక్తులు ఐక్యంగా పనిచేయాలని సూచించారు.

ఢిల్లీలో విజయదశమి సందర్భంగా రావణాసురుడి బొమ్మతో పాటు బొద్దింక బొమ్మను కూడా ఏర్పాటు చేసిన విషయాన్ని రాఘవులు ప్రస్తావించారు. దేశ సమైక్యత గురించి మాట్లాడుతూనే, దేశ ఐక్యతను దెబ్బతీసే విధానాలను బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తోందని విమర్శించారు. దేశ సమైక్యతను కాపాడాలంటే ప్రజలను విభజించే విధానాలను విడనాడాలని పేర్కొన్నారు.

డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం

పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుందని బి.వి. రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా నిష్పత్తి ప్రకారం పార్లమెంటు స్థానాలను కేటాయిస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, కర్ణాటక, తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ఉత్తరాది రాష్ట్రాల్లో పార్లమెంటు స్థానాల సంఖ్య అధికంగా పెరిగే అవకాశం ఉందన్నారు.

ఉత్తరాది రాష్ట్రాల్లో స్థానాలు ఎక్కువగా పెరిగి, దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయ ప్రాతినిధ్యం తగ్గితే అది దేశ సమైక్యతకు ఏ విధంగా తోడ్పడుతుందని ప్రశ్నించారు. అన్ని రాష్ట్రాలకు సమాన న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఇష్టానుసారంగా, రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని డీలిమిటేషన్ చేపట్టడం వల్ల దేశ సమైక్యత సాధ్యం కాదని పేర్కొన్నారు. బీజేపీ తన రాజకీయ మెజారిటీని పెంచుకోవాలనే లక్ష్యంతో డీలిమిటేషన్‌ను ఉపయోగించుకోవాలని చూస్తోందని విమర్శించారు. రాష్ట్రాల హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించే విధంగా నియోజకవర్గాల పునర్విభజన జరగాలని స్పష్టం చేశారు.

ఆత్మనిర్భరత అంటే దేశం తన కాళ్లపై తాను నిలబడటం

ఆత్మనిర్భరత అంటే మన దేశం, మన ప్రభుత్వం, మన ఆర్థిక వ్యవస్థ మన కాళ్లపై మనం నిలబడటమని రాఘవులు వివరించారు. అయితే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ఆత్మనిర్భరత లక్ష్యానికి విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. విదేశీ పెట్టుబడులకు 51 శాతం వాటా కల్పించడం, బ్యాంకులను విదేశీపరం చేయడం వంటి చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించినప్పటికీ దేశం తన కాళ్లపై తాను నిలబడాలని చెప్పడం మాత్రమే సరిపోదని, ఆ దిశగా ఆర్థిక విధానాలను రూపొందించి అమలు చేయాలని అన్నారు. ఆత్మనిర్భరత, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే విధానాలు పాలనలో కొనసాగుతున్నాయని విమర్శించారు.

దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలంటే ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించి, వాటి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. దేశీయ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో ఓటర్ల తొలగింపుపై ఆందోళనతెలంగాణ రాష్ట్రంలో 93 లక్షల మంది ఓటర్లను తొలగించారని బి.వి. రాఘవులు పేర్కొన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ఓటర్లను తొలగించడం ద్వారా దేశ సమైక్యతను ఎలా కాపాడుతారని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాల రూపకల్పనలో పారదర్శకత పాటించాలని, అర్హులైన ఓటర్ల హక్కులను పరిరక్షించాలని అన్నారు.జనాభా లెక్కల సేకరణలోనూ పారదర్శకత ఉండాలని రాఘవులు సూచించారు. గతంలో మాదిరిగా సమగ్ర వివరాలను సేకరించి, అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని జనాభా లెక్కల ప్రక్రియను నిర్వహించాలని పేర్కొన్నారు.కులగణన విషయంలోనూ ప్రభుత్వాలు సరైన విధానాలను అనుసరించాలని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు తగిన ప్రాధాన్యత కల్పించే విధంగా కులగణన చేపట్టాలని, సామాజిక న్యాయం సాధించే దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సూచించారుఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, తీగల సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, వీరపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఘనంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు



**మనం ప్రజలు/ఆత్మకూరు** మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలను ఆత్మకూరులో ఆయన వీరాభిమాని వెల్దే లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు,కార్యకర్తలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.కొండా మురళీధర్ రావు ప్రజలతో మమేకమయ్యే నాయకుడిగా అభిమానుల ఆదరణ పొందుతున్నారని పలువురు పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై స్పందించే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని అభిమానులు కొనియాడారు.ఆయన నాయకత్వం, ప్రజలతో ఉన్న అనుబంధం తమకు ఎంతో స్ఫూర్తినిస్తాయని తెలిపారు. కొండా మురళీధర్ రావు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని అభిమానులు కోరుకున్నారు.ఈ వేడుకల్లో భాగంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.వెల్దే లక్ష్మణ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.కొండా మురళీధర్ రావుపై తమకున్న అభిమానాన్ని చాటుకుంటూ పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ జన్మదిన వేడుకలు ఆత్మకూరులో అభిమానుల సందడి మధ్య ఘనంగా ముగిశాయి.

## మల్లవరం బామ్మ దుగ్గిదేవర సామ్రాజ్యం చిరకాల కలను నెరవేర్చిన ఎంపీ రవిచంద్ర



**మనం ప్రజలు/ఖమ్మం**ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మల్లవరంకు చెందిన 96 సంవత్సరాల బామ్మ దుగ్గిదేవర సామ్రాజ్యం చిరకాల కలను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నెరవేర్చారు.మల్లవరం గ్రామ సర్పంచ్ గా 2సార్లు, ఎంపీటీసీగా 2 పర్యాయాలు, సింగిల్ విండో డైరెక్టర్ గా పని చేసిన సామ్రాజ్యం అన్ని వర్గాల ప్రజల గౌరవాభిమానాలకు పాత్రులయ్యారు.అహింసా మార్గంలో మహోద్యమాన్ని నడిపి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిపెట్టి అన్ని విధాలా గొప్పగా అభివృద్ధి చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అంటే సామ్రాజ్యంకు ఎనలేని అభిమానం.మహానేత కేసీఆర్ ను కలిసి ఫోటో దిగాలనేది ఆమె చిరకాల కోరిక.ఈ విషయాన్ని ఆమె పెద్ద కుమారుడు, బీఆర్ఎస్ నాయకుడు వెంకటలాల్ ఎంపీ రవిచంద్ర దృష్టికి తీసుకురాగా,ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా సామ్రాజ్యంను ఆమె కుమారులు వెంకటలాల్,అజయ్ కుమార్,మనవళ్లు యుధిష్టర్,శ్రీరఘునందన్ లను వెంటబెట్టుకుని రవిచంద్ర శుక్రవారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు వద్దకు తీసుకెళ్లారు.సామ్రాజ్యంను కేటీఆర్ ఆప్యాయంగా పలకరించి శాలువాతో సత్కరించి గౌరవించారు,త్వరలో కేసీఆర్ వద్దకు తీసుకెళ్లి ఆమె చిరకాల కోరికను నెరవేర్చుతానని మాటిచ్చారు.

రఘునందన్ ను అభినందించిన కేటీఆర్

సామ్రాజ్యం మనవడు,అజయ్ కుమార్ కుమారుడు శ్రీరఘునందన్ బెంగళూరులో బీబీఏ చదువుతున్నారు.ఆయనకు చిన్నతనం నుంచే సమాజ సేవ,పరిశుభ్రత,పచ్చదనం పట్ల మక్కువ ఎక్కువ.మహానేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా 2016 ఫిబ్రవరి 17వతేదీన తమ స్వగ్రామం మల్లవరంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన దత్తత తీసుకున్నారు.అప్పుడాయన 5వ తరగతి చదువుతున్నారు,వయస్సు 9 ఏళ్లు.తాను దత్తత తీసుకున్న ప్రాథమిక పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కాక పరిసరాలలో పచ్చదనాన్ని, పరిశుభ్రతను పెంచారు.చిన్నతనంలోనే శ్రీరఘునందన్ చేస్తున్న సమాజసేవను అభినందిస్తూ 2017లో జాతీయ,2017,18లలో రాష్ట్ర స్థాయి స్వచ్ఛ పాఠశాల పురస్కారాలు లభించాయి.ఈ సందర్భంగా శ్రీరఘునందన్,ఆయన కుటుంబ సభ్యులను కేటీఆర్, రవిచంద్రలు అభినందించారు.

## శివమ్మ కుటుంబానికి అండగా మహేందర్‌రెడ్డి. అంత్యక్రియలకు రూ.5 వేల ఆర్థిక సాయం.

**అక్టోబర్ 23 మనం ప్రజలు:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన చేగూరి శివమ్మ మృతి చెందడంతో ఆమె కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, వెల్లంకి గ్రామ మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి అండగా నిలిచారు. శివమ్మ మృతి విషయం తెలుసుకున్న ఆయన ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## మనం ప్రజల న్యూస్ కేసముద్రం. సందీప్ కు నివాళు లర్పించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి...









మండల పరిధిలోని అర్పణపల్లి గ్రామానికి చెందిన సందీప్ బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందగా,సందీప్ భార్య భవాని పరిస్థితి విషమంగా ఉంది..ఖమ్మం హాస్పిటల్ లో చావు బ్రతుకుల మధ్య కొట్లాడుతుంది..సందీప్ మరణం తో గ్రామంలో తీవ్ర శోకసంద్రం అలుముకుంది.శుక్రవారం నాడు మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి సందీప్ నివాసానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సందీప్ అంత్యక్రియలు నిర్వహించగా... మాజీ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మి గౌడ్ హాజరై పాడె మోశారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపి అంత్యక్రియలు పూర్తయ్యేవరకు ఉండి సందీప్ కుటుంబానికి ధైర్యం చెప్పారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సందీప్‌కు వివాహమై కేవలం రెండు నెలలే అవుతోందని, దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా ఉప్పరపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సందీప్ మరణం ఆ కుటుంబానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. సందీప్ తక్కువ సమయం లో అందరి దగ్గర మంచి మన్ననలు పొందాడని,తన మరణం మాకు ఎంతోకలంగా కలిసి ఉన్న ఆప్తుడిని కోల్పోయినట్టు ఉందని,పండుగ రోజు మమ్మల్ని కన్నీటి శ్లోకం లో పడేసినట్టు అయ్యిందని విచారణ వ్యక్తం చేశారు ..సందీప్ కుటుంబానికి కాంగ్రెస్ మండల పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజూ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,మాజీరాజూ చైర్మన్ బండారు వెంకన్న, సర్పంచ్ కుమారస్వామి,చిన్న వెంకన్న, వల్లందాసు రవి, తరాల వీరేష్, కమకుటం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రవీందర్,తండ సంపత్,బిర్రు వెంకన్న,తదితరులు పాల్గొన్నారు...

## పేదల వైద్యుడు డా. పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించాలి



**మనం ప్రజలు/ఆత్మకూరు**పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ, సామాజిక సేవలో నిరంతరం ముందుంటున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు సముచిత గుర్తింపు కల్పించాలని కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) ప్రకారం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవికి ఆయన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు.దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ రామకృష్ణ చేస్తున్న సేవలు అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.పేదలకు వైద్య సేవలు అందిస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన చేస్తున్న కృషికి తగిన రాజకీయ గౌరవం దక్కాలని ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వి. నరేందర్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే పేద ప్రజల గొంతుకకు మరింత బలం చేకూరుతుందని అన్నారు.ప్రజాసేవకు గుర్తింపుగా ఆయనకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించడం సముచితమని కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, దళిత రత్న అవార్డు గ్రహీత బరుపట్ల కిరీటి డాక్టర్ రామకృష్ణ సేవలను గుర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంగె మహేందర్, ఆత్మకూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బరుపట్ల అయోధ్య, ఆత్మకూరు సోషల్ మీడియా కోఆర్డినేటర్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కొమ్ముల ప్రభాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవరాజ్, తనుగుల పద్మారావు, జన్నారపు మహేష్, కొమ్ము రమేష్, మంద శ్రీను తదితరులు పాల్గొన్నారు.పేదల వైద్యుడిగా, సామాజిక సేవకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించే అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని కాంగ్రెస్ నాయకులు మరోసారి విజ్ఞప్తి చేశారు.

## దొంతి కాంతమ్మ సంవత్సరికంలో పాల్గొన్న-టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్

**నర్సంపేట అక్టోబర్ 23 ప్రతినిధి కృష్ణ**మా అభిమాన నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ మొదటి సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొని దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పువ్వులను వేసి నివాళి అర్పించిన తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, మాదాసి రవి, కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్, బాణాల ప్రసన్న శ్రీనివాస్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, కోనాపురం సర్పంచ్ మైదం రాకేష్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, వార్డు అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రకాష్, కాట రాహుల్, బండి చీకటి శివమణి, తదితరులు పాల్గొన్నారు..



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్



మనం ప్రజలున్యూస్పర్వతగిరి మండలంజమాల్ పురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో ఇటీవల చనిపోయిన భైరబోయిన దూడమ్మ అనే వ్యక్తి కుటుంబాన్ని జమాల్ పురం గ్రామ సర్పంచ్ శ్రీ జున్ను కనుకయ్య యాదవ్ పరామర్శించారు. మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్ గారు మాట్లాడుతూ. గ్రామంలో ఎవరికి కష్టం వచ్చినా అండగా నిలబడటం నా బాధ్యతగా భావిస్తాను మృతురాలి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

బాధిత కుటుంబ సభ్యులు

వనపూల, గంగరాజు, శ్రీనివాస్ సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు సర్పంచ్ చేసిన సహాయాన్ని కొనియాడుతూ, నిజమైన ప్రజా నాయకుడు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భైరబోయిన సదయ్య, పిడుగు రాంబాబు, గోదారి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామం మల్య తండా గడ్డపార తండా భూక్య భాస్కర్ అంతిమయాత్రలో పాల్గొన్న బొంపెల్లి దేవేందర్ రావు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కాంటెస్ట్ జెడ్పిటిసి



మనం ప్రజలు న్యూస్ పర్వతగిరి మండలం గ్రామం మల్లె తండా గడ్డపార తండా జిపి సిబ్బంది అనారోగ్యంతో మరణించిన అంతిమయాత్రలో పాల్గొన్న బొంపెల్లి దేవేందర్ రావు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు భూక్య భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించి మనోధర్యం కల్పించి వారికి ఆర్థిక సాయం చేసినాడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కాంటెస్ట్ జెడ్పిటిసి మాట్లాడుతూ భూక్య భాస్కర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా అన్ని విధాల సాయం అందజేస్తామని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చినాడు అంతిమయాత్రలో పాల్గొన్న భూక్య మంజుల శ్రీనివాస్ సర్పంచ్ మల్లె తండా తొర్రి పద్మ యాదవ్ ఏనుగల్ సర్పంచ్ ఉప సర్పంచ్ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూత్ కన్వీనర్లు గ్రామ పెద్దలు గ్రామవాసులు తదితరులు పాల్గొన్నారు

### దొంతి కాంతమ్మ సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట మున్సిపల్ 4 వ్ర వార్డ్ కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి



నర్సంపేట అక్టోబర్ 23 మనం ప్రజలు ప్రతినిధి కృష్ణ మా అభిమాన నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి తల్లిగారు దొంతి కాంతమ్మ మొదటి సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొని దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పువ్వులను వేసి నివాళి అర్పించిన నర్సంపేట మున్సిపల్ కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ నాలుగో వార్డ్ అధ్యక్షులు మంచినీళ్ల నాగరాజు కాంగ్రెస్ నాయకులు ముత్యాల రేవంత్ ఎండి ఆదిల్ తదితరులు పాల్గొన్నారు..

## నూతన ఎస్సై పెగడ రాజ కుమార్ ను సన్మానించిన బి ఆర్ ఎస్ నాయకులు




మన ప్రజలు న్యూస్పర్వతగిరి పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పెగడ రాజ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలసి ఘనంగా సన్మానించిన పర్వతగిరి బి ఆర్ ఎస్ నాయకులుమాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు బి ఆర్ ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్, వార్డు సభ్యులు కొప్పు రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు వెంకటేశ్వర్లు, మండల నాయకులు రంగు కుమార్, (ఫర్టిలైజర్) చింతపట్ల సునీల్ రావు, జూలపల్లి దేవేందర్ రావు, మైనార్టీ మండల నాయకులు ఎండి శంషుద్దీన్, బందారపు రంజిత్, దుండి హరీష్, పైండ్ల రాజు, మాడుగుల అఖిల్, పటేల్ శ్రీకాంత్, మాడుగుల విష్ణు, గోనె రాజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ బోట్ల భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

## మృత్యువు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు



మనం ప్రజలు/ఆత్మకూరుఆత్మకూరు మండలంలో ఇటీవల మృతి చెందిన ఉప్పుల లింగమూర్తి మరియు గంటా ప్రమీల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులను కలిసి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆప్తులను కోల్పోయి దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, బాధిత కుటుంబాలకు తన సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి యువమోర్చా జిల్లా అధ్యక్షులు పున్నం వేణు జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ ఇర్సడ్ల సదానందం టీంగిలికారి సత్యనారాయణ ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యావాహ శంకర్ జీ సముద్రాల రవి బయ్య పైడి పీసాల సాంబయ్య పిట్టల స్వామి కుక్కల కుమారస్వామి పాయిరాల రాజేందర్ బూరదశరథం భాష బోయిన రాజేందర్ మరియు మృతుల కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గురు రవిదాస్ జీ 650వ జయంతి సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ కీలక పాత్ర



న్యూఢిల్లీ, అక్టోబర్ 23:న్యూఢిల్లీలోని భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయంలో సంత్ శిరోమణి గురు రవిదాస్ జీ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాల సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు.

ఈ సమావేశంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పాల్గొని తన విలువైన సూచనలు అందించారు గురు రవిదాస్ జీ మహారాజ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు.

సామాజిక సమానత్వం, సమరసత, మానవతా విలువల ప్రచారంలో గురు రవిదాస్ జీ బోధనలు ఎంతో స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా ప్రస్తావించారు.

సమావేశం అనంతరం బీజేపీ జాతీయ నాయకులను కొండేటి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) బి.ఎల్. సంతోష్‌ను కలిసి పలు అంశాలపై చర్చించారు.బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు లాల్ సింగ్ ఆర్య, ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షుడు శివేష్ కుమార్ రామ్‌లను కూడా కలుసుకున్నారు.

ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్, తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బలరాజు తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్.



మనం ప్రజల న్యూస్ పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కొల్లూరి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచి సంతాపం తెలిపిన పర్వతగిరి సర్పంచ్ చిదురు శంకర్.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత రమేష్, వార్డు సభ్యులు పుల్లూరి రజనీకాంత్ గౌడ్, జంగ రజిత గంగాధర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, మాజీ టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్, సీనియర్ నాయకులు అజయ్ రావు, పోకల శంకర్ మరియు తదితర కాంగ్రెస్ కార్యకర్తలు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## గీసుగొండలో ఘనంగా కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు

అల్లం బాలకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం!



మనం ప్రజలు/గీసుగొండ గీసుగొండ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి, గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, డోలే చిన్ని ఆధ్వర్యంలో వేడుకలు ఉత్సాహంగా జరిగాయి.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కొండా మురళీధర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లం బాలకిషోర్ రెడ్డి ప్రత్యేక చొరవతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పలువురు పాల్గొని భోజనాలు స్వీకరించారు.ప్రజలతో మమేకమై సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనే స్ఫూర్తితో ఈ వేడుకలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అల్లం మర్రెడ్డి, సొసైటీ చైర్మన్ రడం శ్రీధర్, మాజీ సర్పంచులు కోలా కుమారస్వామి,దౌడు బాబు తదితరులు పాల్గొన్నారు.అలాగే మాజీ ఉపసర్పంచ్ పొగాకు బిక్షపతి, ఉపసర్పంచ్ పులి సూరయ్య, సొసైటీ డైరెక్టర్ దౌడు సునీల్, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.మహిళలుగ్రామ ప్రజలు, టీమ్ ఏ బి ఆర్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వేడుకలకు మరింత సందడి తీసుకొచ్చారు.అల్లం బాలకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు, అన్నదాన కార్యక్రమం గీసుగొండలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తేదీ, వారాన్ని సరిచేయండి పది వాక్యాలకు కుదించండి శీర్షికను మరింత ఆకర్షణీయంగా మార్చండి

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం.

ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలి. సీఐ మెరుగు రవి, ఎస్ ఐ గోపాతి సతీష్.



అక్టోబర్ 23 మనం ప్రజలు: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో కీలకమని రామన్నపేట సీఐ మెరుగు రవి, ఎస్ ఐ గోపాతి సతీష్ అన్నారు. పట్టణ కేంద్రంలో సీసీ కెమెరాల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇళ్లు, దుకాణాలు, వ్యాపార సముదాయాల వద్ద ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను అరికట్టడంతోపాటు, నేరాలకు పాల్పడిన వారిని గుర్తించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని కోరారు. పాటు వివిధ విభాగాల అధికారులు, జిల్లాలోని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్ఓలు, కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.